

జీవించేందుకే మనిషి తినాలి

సమాజ సంక్షేమానికి జీవించాలి

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

## పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 2 | సంచిక : 124 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 09-01-2024 | పేజీలు : 4

# ఆ నాలుగు వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

**ప్రధాని నరేంద్ర మోదీ**



**దిల్లీ, జనవరి 8 :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర' 50 రోజుల్లో 11 కోట్ల మంది ప్రజలకు చేరువైందని ప్రధాని మోదీ అన్నారు. అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉండకూడదన్న లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తన సంకల్పమని పునరుద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ఆయన వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చాలా మంది ప్రజలకు పథకాలపై అవగాహన లేదని, వాళ్లలో చైతన్యం తీసుకొచ్చేందుకే సంకల్ప్ యాత్ర చేపట్టామన్నారు. నవంబర్ 15న యాత్ర ప్రారంభించిన తర్వాత ఉజ్వల్ పథకానికి 12 లక్షల దరఖాస్తులు వచ్చాయని ప్రధాని గుర్తు చేశారు. "సంకల్ప్ యాత్ర ప్రారంభించిన తర్వాత దాదాపు కోటికి పైగా టీబీ, 22 లక్షల సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించాం. బాధితులంతా వెనుకబడిన వర్గాలకు చెందినవారే. ఎక్కువగా దళితులు, ఆదివాసీలు ఉన్నారు. ఇంతకుముందు ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే డాక్టర్ల దగ్గరకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు వైద్యులే రోగుల దగ్గరకి వచ్చి చికిత్స చేస్తున్నారు. పేదలకు రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. ఎలాంటి ఖర్చు లేకుండా డయాలసిస్ చేస్తున్నాం. తక్కువ ధరలకే ఔషధాలు లభిస్తున్నాయి. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర పేదలకు వరంగా మారింది" అని ప్రధాని మోదీ అన్నారు. ప్రజల ఇళ్లకు అధికారులు, రాజకీయ నాయకులు వచ్చి ప్రభుత్వ పథకాలతో ప్రయోజనం పొందారా? లేదా? అని అడుగుతారని ఎవరైనా అనుకున్నారా? అని ప్రశ్నించారు. 'మోదీ గ్యారంటీ'ల గురించి ఇప్పుడు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోందన్నారు. దేశంలో చాలా తరాలు తమ కలలను నెరవేర్చుకోలేకపోయాయని, వాటిని నిజం చేసేందుకు కేంద్రం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతోందన్నారు. పేదలు, మహిళలు, రైతులు, యువకులను నాలుగు వర్గాలుగా అభివర్ణించిన ప్రధాని.. వారి అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ), పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన, పోషణ్ అభియాన్, ఉజ్వల్ యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన తదితర పథకాలు అర్హులందరికీ చేరువయ్యేలా, వారిలో అవగాహన కల్పించేందుకు కేంద్రం సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే.

## ఎన్నికల్లో ఘన విజయం..

**బంగ్లాదేశ్ ప్రధాని కీలక వ్యాఖ్యలు**



**ఢాకా, జనవరి 8 :** ఐదోసారి బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందిన అవామీ లీగ్ చీఫ్, దేశ ప్రధాని షేక్ హసీనా కీలక వ్యాఖ్యలు చేశారు. 'సహజంగానే బంగ్లాదేశ్ ప్రజలు చాలా తెలివైన వారు. రానున్న ఐదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించడమే నా లక్ష్యం. 2041 కల్లా బంగ్లాదేశ్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. స్మార్ట్ ఎకానమి, స్మార్ట్ ప్రభుత్వం, స్మార్ట్ ప్రజలు నా లక్ష్యాలు' అని ఎన్నికల్లో మూడింట రెండొంతుల సీట్లు గెలిచి ఘన విజయం సాధించిన తర్వాత హసీనా అన్నారు. ఆదివారం జరిగిన బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికలను ఆ దేశ ప్రధాన పతిపక్ష పార్టీ బహిష్కరించింది. ఎన్నికల్లో బీఎన్‌పీ పార్టీ అభ్యర్థులు పోటీ చేయలేదు. దీంతో షేక్ హసీనా అవామీ లీగ్ పార్టీ విజయం ఎన్నికల ముందే దాదాపు ఖరారైంది. అయితే ప్రతిపక్ష బీఎన్‌పీ పార్టీ ఉగ్రవాదులతో కుమ్మక్కై ఎన్నికల్లో పోటీ చేయడానికి భయపడిందని, వారు ఎన్నికలను బహిష్కరించి తనను గెలిపించలేదని, బంగ్లాదేశ్ ప్రజలను గెలిపించారని హసీనా అన్నారు.

**అయోధ్యలో శ్రీరాముడి**

## ఊరేగింపు వేడుక రద్దు..



**ఢిల్లీ, జనవరి 8 :** ఉత్తరప్రదేశ్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. ఈ నెల 22వ తేదీన నూతన ఆలయంలో శ్రీ రాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరగనుంది. ఆలయంలో ప్రాణ ప్రతిష్టకు ముందు ఈ నెల 17వ తేదీన రాముడి విగ్రహాన్ని అయోధ్యలో ఊరేగిస్తామని రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలిపింది. అయితే, తాజాగా అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ఊరేగింపు వేడుకను రద్దు చేస్తున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. భద్రతా కారణాల రీత్యా 17వ తేదీన జరగాల్సిన ఊరేగింపు వేడుకను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. రాముడి విగ్రహం ఊరేగింపు కార్యక్రమం లేకుండానే.. నేరుగా ఈ నెల 22వ తేదీన ఆలయంలో విగ్రహ ప్రతిష్టిస్తామని పేర్కొన్నారు. ఇక, అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవ వేడుకకు దేశ, విదేశాల నుండి ప్రముఖులు తరలిరానున్నారు. ప్రధాని మోడీ ఆలయాన్ని ప్రారంభించనున్న విషయం తెలిసిందే.

## ఏపీలో 108, 104 సిబ్బంది సమ్మె నోటీసులు

**అమరావతి, జనవరి 8 :** ఆంధ్రప్రదేశ్‌లో 108, 104 సిబ్బంది సమ్మె సైరన్ మోగించారు. జనవరి 22లోపు తమ సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. లేదంటే 23 నుంచి సమ్మె కు దిగుతామని హెచ్చరించారు. ఈ మేరకు సమ్మె నోటీసుల ప్రతులను ఆరోగ్యశ్రీ సీఈవో, వైద్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి అందజేశారు. మొత్తం 7వేల మంది ఉద్యోగులు 108, 104, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో పనిచేస్తున్నట్లు నోటీసుల్లో పేర్కొన్నారు. ఈఎంటీ పోస్టుల భర్తీలో వెయిటేజీ కల్పించాలని కోరారు. ఈ నెల 22 వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే గత కొన్ని రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే.

# గంజాయిని నియంత్రించాల్సిన సర్కారే ప్రోత్సహిస్తోంది

**అమరావతి, జనవరి 8 :** చిత్తూరు జిల్లాలో స్కూలుకి వెళ్లిన అమ్మాయిని వైసీపీ ముఠా గంజాయికి బానిసని చేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. గంజాయికి అడిక్ట్ అయిన బాలికపై లైంగిక దాడులకి పాల్పడ్డారన్నారు. తన కంటిపాపని రక్షించుకోలేక ఆ తల్లి అనుభవించిన నరకం తన కళ్ల ముందు ఇంకా కదలాడుతోందన్నారు. ఆ అమ్మాయిని డీ అడిక్షన్ సెంటర్‌కి పంపామని నారా లోకేష్ వెల్లడించారు. వైసీపీ పాలనలో బడిలో, గుడిలోకి గంజాయి వచ్చేసిందన్నారు. విద్యార్థులు మద్యం మత్తులో బడికొస్తున్నారన్నారు. నియంత్రించాల్సిన సర్కారే ప్రోత్సహిస్తోందని రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలు నిరూపిస్తున్నాయని నారా లోకేష్ పేర్కొన్నారు. "సీఎం జగన్ ఇంటి ఎదురుగా గంజాయికి బానిసైన పిల్లాడి తల్లి ఆవేదన వ్యక్తం చేస్తే, ఆమెని పోలీసులు బెదిరించి నోరు మూయి



ంచారు. జగన్ ఇంటికి సమీపంలో డ్రగ్స్ మత్తులో గ్యాంగ్ రేప్ జరిగితే నేటికీ నిందితుడిని పట్టుకోలేదు. సీఎం ఇంటికి దగ్గరలో మద్యం మత్తులో ఒక ఉన్మాది అంధురాలిని హత్యచేస్తే చర్యల్లేవు. విచ్చలవిడి గంజాయి, డ్రగ్స్, మద్యం విషాదాలు చూసి ఆవేదనతో కట్టడి చేయాలని ప్రభుత్వానికి లేఖలు రాశాను. డ్రగ్స్ కట్టడి చేయాల్సిన సర్కారు నాపై మాటల దాడి, టిడిపి కార్యాలయంపై దాడులకి పాల్పడింది కానీ కనీస చర్యలు తీసుకోలేదు. పిల్లలు, యువత బంగారు భవిష్యత్తు నాశనం కావడం చూసి ఆందోళనతో ప్రధానికి లేఖ రాశాను. గంజాయి, మద్యం, డ్రగ్స్, అసాంఘిక కార్యకలాపాల నుంచి పిల్లల్ని కాపాడే వరకూ పోరాడుతూనే ఉంటాను. చంద్రగిరిలో 9వ తరగతి అమ్మాయి గంజాయికి బానిసైంది. చోడవరంలో ఏడవ తరగతి విద్యార్థులు స్కూలులో మద్యం తాగుతుండగా, వీడియో తీసిన వ్యక్తిపై దాడికి పాల్పడ్డారు. పిల్లలు, యువత బంగారు భవిష్యత్తు నాశనానికి కారణమైన దండుపాళ్యం వైసీపీ సర్కారుకి ఎన్నికల్లో బుద్ధి చెప్పండి. ఈ మహమ్మారిపై ప్రతిపక్షంగా ఉంటూనే రాజీలేని పోరాటం సాగిస్తున్నాం. టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చాక గంజాయి, డ్రగ్స్, ప్రమాదకర మద్యంపై ఉక్కుపాదం మోపుతాం. ప్రజలారా గంజాయి/డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం మనమంతా కలిసి యుద్ధం చేద్దాం రండి. మన పిల్లల్ని, మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం" అని నారా లోకేష్ పిలుపునిచ్చారు.

**ఫిరాయింపు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై**

## వైసీపీ ఫిర్యాదు



**అమరావతి, జనవరి 8 :** పార్టీ ఫిరాయి ంచిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై వైసీపీ అధిష్టానం సీరియస్ అయ్యింది. పార్టీ ఫిరా యించిన నలుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలను అనర్హులుగా చేయాలని అసెంబ్లీ స్పీకర్‌కు, మండలి చైర్మన్‌కు ఫిర్యాదు చేసింది. ఎమ్మెల్యేలు ఉండవల్లి శ్రీదేవి, ఆనం రాంనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ, సీ రామచంద్రయ్యపై అనర్హత వేటు వేయాలని ఫిర్యాదు చేసింది. పార్టీ తరపున మండలి కార్యదర్శికి ఎమ్మెల్సీలు మేరుగు మురళి, లేళ్ల అప్పిరెడ్డి ఫిర్యాదు చేశారు.

# తెలుగుదేశం పార్టీని వదిలి వెళ్తామని కలలో కూడా ఊహించలేదు


**కేశినేని శ్వేత**

**విజయవాడ, జనవరి 8 :** తెలుగుదేశం పార్టీని వదిలి వెళ్తామని కలలో కూడా ఊహించలేదని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ కార్పొరేటర్ కేశినేని శ్వేత అన్నారు. కార్పొరేటర్ పదవికి శ్వేత సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఆమె తన రాజీనామా లేఖను నగర మేయర్‌కు అందజే శారు. రాజీనామా ఆమోదం తర్వాత తెదేపాను వీడనున్నట్లు చెప్పారు. అనంతరం శ్వేత మాట్లాడుతూ.. "పార్టీని వీడాల్సి వస్తుందని నేను, ఎంపీ కేశినేని నాని ఎప్పుడూ ఊహించలేదు. ఎందుకంటే.. పార్టీ, అధినేత చంద్రబాబుపై మాకున్న అభిమానం, ప్రేమ అలాంటిది. కానీ ఈరోజు పార్టీయే మమ్మల్ని కాదను కుంటోంది. అధినేతే మమ్మల్ని వద్దనుకుంటున్నారు. ఒక సిట్టింగ్ ఎంపీ అయిన కేశినేని నానికి.. విజయవాడ ప్రాంతంలో జరిగే తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో జోక్యం



చేసుకోవద్దని సమాచా రం వచ్చింది. ఇంత జరిగిన తర్వాత పార్టీలో ఉండడం సరైంది కాదని మేం భావించి ఈ నిర్ణయం తీసుకున్నాం. మేం ఎవరినీ తప్పుబట్టడం లేదు. పార్టీ కోసం అధినేత చంద్రబాబు ఈ నిర్ణ యం తీసుకొని ఉంటారు" అని అన్నారు. తెలుగుదేశం పార్టీకి త్వరలోనే రాజీనామా చేయనున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని నాని ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. "తెదేపాకు నా అవసరం లేదని అధినేత చంద్రబాబు భావించిన తరువాత కూడా నేను పార్టీలో కొనసాగడం కరెక్ట్ కాదని నా భావన. కాబట్టి త్వరలోనే దిల్లీ వెళ్లి స్పీకర్‌ను కలిసి ఎంపీ పదవికి రాజీనామా చేస్తా. దాన్ని ఆమోదించిన మరుక్షణం తెలుగుదేశం పార్టీకి రాజీ నామా చేస్తా" అని ఈ నెల 6న ఎక్స్‌లో నాని పేర్కొన్నారు.

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 09 జనవరి 2024,

తిథి : బహుళ ద్వాదశి (తె.00:01వ.కు), బహుళ త్రయోదశి (తె.10:28వ.కు), నక్షత్రం : జ్యేష్ఠ (రా.10:04వ.కు)

బ్రహ్మముహూర్తం : తె 05:16 నుండి తె.06:04 వరకు,

రాహుకాలం : మ.03:08ల నుండి సా.04:31 వరకు,

యమగండం : ఉ.09:38ల నుండి ఉ.11:00 వరకు

వర్జ్యకాలం : తె.03:31, తె.05:14

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 09 జనవరి 2024

ఫజర్ : తెల్లవారుజామున గం. 5:32

సూర్యోదయం : ఉదయం గం. 6:48

జొహర్ : మధ్యాహ్నం గం. 12:23

అసర్ : సాయంత్రం గం. 3:35

మఘ్రిబ్ : సాయంత్రం గం. 5:58

ఇష : రాత్రి గం. 7:15




జన స్వరం

విలేకరులు కావలెను

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు

రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..

అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్
జనస్వరం మీడియా

## ఎడిటోరియల్

# సకల రోగాల సర్కారు!




ప్రజా వైద్యశాల.. అత్యవసర విభాగం.. ఆదరాబాదరా ఓ రోగిని తీసుకొచ్చారు. ఊబకాయంతో బాధపడుతున్న ఆ రోగి ఆపసోపాలు పడుతున్నాడు. కళ్లు ఎర్రగా ఉన్నాయి. ఉండుండి వెక్కిళ్లు వస్తున్నాయి. నర్సులు పరుగులు పెడుతూ స్ట్రెచర్ మీద తీసుకొచ్చారు. డాక్టర్లు హడావుడి పడుతున్నారు.
ఇదంతా చూస్తున్న ఓ సామాన్య రోగి పక్కాయన్ని అడిగాడు.
ఎవరండీ పాపం.. ఎవరో పెద్దాయనలా ఉన్నాడే?"
పక్కాయన నిదానంగా చెప్పాడు.
ప్రభుత్వం!"
ఏంటీ? ప్రభుత్వమే! అయ్యో పాపం.. ఏమైంది?"
బ్రెయిన్ డెడ్"
అరెరె.. అంటే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయినట్టేనా?"
దాదాపుగా అంతే. ప్రస్తుతానికి మెదడు పనిచేయడం లేదని అర్థం.."
అయ్యో పాపం.. బతుకడం కష్టమా?"
అలాగే కనిపిస్తోంది. మహా అయితే మూడు నెలలంతే.."
అరెరె.. ఇంతలా ఎలా ముంచుకొచ్చిందో?"
ఎలాగంటే ఏం చెబుతాం? అధికారంలో ఉన్నప్పుడు ఆరోగ్యాన్ని కాపాడుకోవద్దూ? చేజేతులా చేసుకుని ఇప్పుడేడిస్తే ఏం లాభం?"
ఇంతకీ సమస్యేంటో?"
ఒకటంటే చెప్పవచ్చు. అన్నీ ఒకేసారి చుట్టుముట్టాయిట. ఇందాక డాక్టర్లు రిపోర్టులు చూస్తూ మాట్లాడుకుంటుంటే విన్నా..."
ఏంటవి?"
కడుపులో అవినీతి గ్యాస్ పెరిగిపోయింది. ద్రవ్యోల్బణంతో గుండె దడదడలాడిపోతోంది. కుంభకోణాల కొవ్వు పెరిగిపోయి ప్రజా నాడి బలహీనంగా కొట్టుకుంటోంది. ధరవరల రక్తపోటు పెరిగిపోయింది. తిండెక్కువై ఊబకాయం పెరిగిపోయింది. పాలన అడుగు తీసి అడుగు వేయలేక పోతోంది. నియంత్రణ చేయాల్సిన కాలేయం పనిచేయడం మానేసింది. అక్రమాల పొగ ఎక్కువై ఊపిరితిత్తులు మొండికేయడంతో ఊపిరాడ్డం లేదు. కీలక నిర్ణయాలు తీసుకోలేక కిడ్నీలు పాడయ్యాయి. ఆశ్రిత పక్షపాతం మధుమేహమై దేహాన్ని కమ్మేసింది. ముందుచూపు మసకేసింది. ప్రజల్లో వ్యతిరేకత సూచనలు పెరిగిపోయి నోరు కూడా పడిపోయింది. చేతుల మధ్య సమన్వయం కుదరక చేతలకు పక్షవాతం వచ్చింది.."
ఇంతలా ఆరోగ్యం పాడవడానికి కారణమేంటిట?"
ఏది పడితే అది అందినంత మేరకు మితి మీరిపోయి అక్రమంగా భోంచేయడమే..."
ఎంత తింటే మాత్రం మరీ ఇలాంటి పరిస్థితా?"
కాదు మరీ. అది మామూలు తిండా? అందక అందక అధికారం అదిందేమో కుర్చీలో కూర్చుంటూనే తీరాల్లో ఇసుకంతా బొక్కేశాడు. కొండలు కొల్లగొట్టి కూరొండుకుని తినేశాడు. భూములు భోంచేశాడు. గనులు గుటుక్కుమనిపించాడు. ఇవన్నీ చాలవన్నట్టు సారా కాంట్రాక్టులు కుదుర్చుకుని గటగటా తాగేశాడు. మద్యం అక్రమ వ్యాపారంతో పీపాలకు పీపాలు పీల్చేశాడు.."
అమ్మో.. అయిన వాళ్లెవరూ వద్దనలేదా?"
అసలీ తిండిని అలవాటు చేసింది వాళ్ల నాన్నే. మొదట్లో ఆయనే అధికారంలో ఉండేవాడు. కొడుకంటే మహా గారాబం. దాంతో ఏది పడితే అది కొనిపెట్టాడు. ఎవరే పని మీద వచ్చి తనను కలిసినా కొడుక్కి ఏదో ఒకటి పట్టుకు రమ్మనేవాడు. అలా చిన్నప్పుడే స్థలాల చాక్లెట్లు, భవనాల బిస్కెట్లు, లంచాల లడ్డూలు, బినామీ జిలేబీలు, షేర్ల జహంగీర్లు, కంపెనీల కరకజ్జాలు, వాటాల చిరుతిళ్లు అలవాటైపోయాయి. ఇక అలాంటిది అధికార భోజనం లేకపోతే ఆగగలడా? అందుకోసమే జనాన్ని నమ్మించాడు. తనకు మద్దతిస్తే తాయిలాలు పెడతానని బుట్టలో వేశాడు. అందరికీ ఆకలి తీరుస్తానని ఆకట్టుకున్నాడు. జనం పాపం కాబోసనుకుని రమ్మన్నారు. అలా వచ్చినోడి ప్రభుత్వం ఇలా కాక ఎలా తయారవుతుంది?"
మరి జనానికి ఇస్తానన్న తాయిలాలు ఇచ్చాడా?"
ఇచ్చినట్టు భ్రమ కల్పించాడు. చేతిలో చాక్లెట్టు పెట్టి జేబు కొల్లగొట్టాడు. జనం కోసమే వంటలు వండిస్తున్నానని హంగామా చేసి వాళ్ల దగ్గరున్నది కూడా లాక్కుని చప్పరించాడు.."
మరిలా చేయకూడదని ఎవరూ చెప్పలేదా?"
రొల్లుకోడం అలవాటైన వాడు, నీతులు చెబితే వింటాడేంటి? అలా చెప్పిన వాళ్ల మీద కక్ష కట్టాడు. తన తిండి చూసి దిష్టి పెడుతున్నారని ఆడిపోసుకున్నాడు. వాళ్లని వెంటాడి వేధించి తరిమి కొట్టాడు. అడిగిన వాడిని ఆయాసపెట్టాడు. కాదన్నవాడిపై కస్సుమన్నాడు. అలా అధికార భోజనానికి ఎక్కడా ఆటంకాలు లేకుండా చేసుకుని మరీ అడ్డంగా ఆరగించాడు. మొత్తానికి రాక్షస ప్రభుత్వమన్నమాట. అలనాడెప్పుడో భారతంలో బకాసురుడనే రాక్షసుడికి రోజూ బండెడు భోజనం సమర్పించుకుంటామని జనం ఒప్పందం చేసుకున్నట్టే అయిందన్నమాట ఆఖరికి జనం పరిస్థితి..."
మరింతకీ జనానికి అర్థమైందా?"
బాగా అర్థమైంది. అందుకే ప్రజా వైద్యశాలలో ప్రభుత్వం అత్యవసర విభాగానికి చేరింది. ఇక డాక్టర్లు ఎంత వైద్యం చేసినా ప్రజలు పెదవి విరిచేస్తున్నారు. అవినీతి కేన్సర్ ఆఖరి దశకొచ్చింది. అక్రమాల అల్సరు పెరిగిపోయింది. వైషమ్యాల విషం నరనరాల్లోకి పాకిపోయింది.."
పరిస్థితి ఇంతలా విషమిస్తే ఇక కష్టమేలే. చేజేతులా ఆరోగ్యం పాడు చేసుకుంటే ఎవరం మాత్రం ఏం చేస్తాం? ఏమంటావ్?"
అంతేలే.. అంతేలే!"

## మంత్రి కాకాణినీ ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్న సర్వేపల్లి ప్రజలు



**సర్వేపల్లి, జనవరి 9** : జనసేన, తెలుగుదేశం పార్టీల విజయ యాత్ర రెండవ రోజైన సోమవారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో పాదాల దగ్గర నుంచి మొదలై ముత్తుకూరు మండలంలోని కప్పల దరువు నందు వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి పాదాల వరకు చేరుకుంది. ఈ యాత్రలో భాగంగా ముత్తుకూరు మండలంలోని అనేక గ్రామాలలో ప్రజలు పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ఇటీవల వచ్చిన మిచౌంగ్ తుఫాన్ కారణంగా అన్నికులాల వారికి న్యాయం జరగలేదు. తుఫాన్ ఆర్థిక సహాయం అందించలేదని చెప్పి ప్రజలు అల్లాడిపోతూ ఏడు రోజులపాటు వర్షాల కారణంగా జీవనోపాధి లేక ఇళ్లలోని ఉన్న మాకు ఎవరు కూడా రూపాయి సహాయం చేసిన వాళ్ళు లేరు అని చెప్పి వాళ్ళు చాలా బాధపడుతున్నారు. అయితే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గోవర్ధన్ రెడ్డిని నేను ఒకటే కోరుతా ఉన్న సర్వేపల్లి నియోజకవర్గంలో అన్ని కులాల వారు ఓట్లు వేస్తేనే మీరు గెలిచారు. ఈ విషయాన్ని మీరు మర్చిపోయినట్టు ఉన్నారు. మరి గిరిజనులకి ఆర్థిక సహాయం అందించే దాంట్లో కూడా కోతలు జరిగి ఉన్నాయి. ఈ కోతలకు గల కారణాలు ఏంటి ఆ మిగులు నగదు ఎవరు మింగేసారు. ఈ విషయాన్ని ఇప్పటివరకు మీరు ఎక్కడ కూడా ప్రస్తావన జరగాలా నేను ఇంతమందికి ఇచ్చానని లెక్కలు చెప్తున్నారు. మేము స్వచ్ఛందంగా సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రజలను అడిగి తెలుసుకునే వాళ్ళతో మాట్లాడే విషయాన్ని మీకు తెలియజేస్తున్న మీడియాపర్వకంగా ఇకనైనా కళ్ళు తెరవండి మీకు ఇంకా 60 రోజులే గడువు ఈ 60 రోజుల తర్వాత సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలే డిపాజిట్లు లేకుండా మిమ్మల్ని ఇంటికి పంపిస్తారు. ఈ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోండి మసిబూసి మారేడు కాయ చేయాలనుకుంటున్నారు కానీ ప్రజలు ఎంతో తెలివిగా ఉన్నారు. సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు రేపు 2024 జనసేన తెలుగుదేశం కలిసి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిస్తుంది. సర్వేపల్లి నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేస్తామో చూపిస్తాం. ఈ విజయ యాత్రలో మాతో పాల్గొన్న వీర మహిళ విజయలక్ష్మి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, అశోక్, సుమన్, మస్తాన్, మురళి, వెంకటాచలం మండల కార్యదర్శి శ్రీహరి పాల్గొన్నారు.

## డిమాండ్లు నెరవేరేవరకు కార్మికుల గొంతుకై జనసేన నినదిస్తుంది



**గుంటూరు, జనవరి 9** : పారిశుద్ధ్య కార్మికులు, ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఒప్పంద ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికై చేస్తున్న పోరాటానికి జనసేన పార్టీ వెన్నుదన్నుగా నిలుస్తుందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. డిమాండ్ల పరిష్కారానికై సాగే ఉద్యమంలో కార్మికుల గొంతుకై జనసేన పార్టీ నినదిస్తుందన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మె 13 వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో సోమవారం నగరపాలక సంస్థ నుంచి కలక్టరేట్ వరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో కార్మిక సంఘాలకు మద్దతుగా జనసేన, టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల ఉసురు పోసుకోవటం ముఖ్యమంత్రికి మంచిది కాదన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చమంటే ముఖ్య మంత్రి జగన్ రెడ్డి శివాలెత్తిపోతున్నాడని మండిపడ్డారు. కార్మిక సంఘ జేఏసీ సభ్యులు సోమి శంక రరావు మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర సమయంలో సైతం ప్రాణాలకు తెగించి పోరాడిన పారిశుద్ధ్య కార్మికులపై ప్రభుత్వం చిన్నచూపు చూడటం శోచనీయమన్నారు. ప్రభుత్వం ఇచ్చే చాలీచా లని జీతంతో కార్మికుల కుటుంబాలు కొన్నిసార్లు పస్తులుండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఆవే దన వ్యక్తం చేశారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించే క్రమంలో ఎంతోమంది కార్మికులు అనారోగ్యం పాలవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగొచ్చి కార్మికుల కష్టానికి తగ్గట్టు ప్రతిఫలాన్ని అందించాలని కోరారు. రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, జనసేన నాయకులు గడ్డం రోశయ్య, సయ్యద్ షర్ఫుద్దీన్, టీయన్‌టీయు సీ రాష్ట్ర నాయకులు నారా జోషి, మదమంచి జోషి, కాకర్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు నగరంలో హెూరెత్తిన జనసేన జెండా



**నెల్లూరు, జనవరి 9 :** నగరంలో సోమవారం జనసేన జెండా రెపరెపలాడింది. ఏ వీధి చూసినా.. ఏ ప్రాంతం చూసినా జనసేన జెండాలే కనిపించాయి. నెల్లూరు నగరంలో ఒకేసారి 28 డివిజన్లలో ఆయా డివిజన్ ఇన్‌చార్జుల ఆధ్వర్యంలో జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని 3, 14, 54,తదితర వార్డుల్లో జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి, నగర అధ్య క్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంత ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి యోగక్షేమాలు ఆరా తీశారు. నాలుగన్నరేళ్లలో ఈ వైసీపీ ప్రభుత్వం చేసిన అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని అ త్యధిక మెజార్టీతో గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయాలన్నారు. నెల్లూరు నగరంలో ఎక్కడ చూసినా జనం కోసం జనసేన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభి స్తుందన్నారు. అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తుంటే వారి సమస్యలు పట్టించు కోకుండా బెదిరింపు చర్యలకు పాల్పడడం దారుణమన్నారు. వారిపై ఎస్మా చట్టం తీసుకురావడం సిగ్గు చేటన్నారు. త్వరలోనే ఈ దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి షేక్. ఆలియా,నాయకులు సుల్తాన్, అజయ్, శ్రీకాంత్, డివిజన్ ఇన్ చార్జులు, తదితరులు పాల్గొన్నారు.

## నరేష్ నాయుడు ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్



**ఉప్పల్, జనవరి 9** : నియోజకవర్గం కృష్ణానగర్ కాలనీ మీర్పేట్ డివిజన్ జనసేన పార్టీ నాయకులు కొల్లు. నరేష్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్‌లో, మదర్ హుడ్ హాస్పిటల్ వారి సహాయ సహకారంతో ఫ్రీ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరేష్ నాయుడు మాట్లాడుతూ హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడానికి సహాయ సహకారాలు అందించిన హాస్పిటల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలానే ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు మీర్పేట్ డివిజన్ అధ్యక్షులు కొమ్మినేడి శేషు, తాడివాక వెంకటేశ్వరరావు, కొమ్మినేడి రాము, రామాంజనేయులు, రామ్మూర్తి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరుల దాడిపై తీవ్రంగా ఖండిస్తున్నాం : గౌతమ్ కుమార్



**ఉరవకొండ, జనవరి 9** : రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం సామాజిక న్యాయం బస్సు యాత్ర పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి బస్సు యాత్ర పేరుతో ముందుకు వస్తుందని ఎస్టీ, ఎస్టీ బీసీలను, మైనార్టీ ఓట్ల కోసమే వాడుకుంటున్నారు. ఉన్నతమైన పదవులు మాత్రం ఒకే సామాజిక వర్గానికి ఇచ్చి నిధులు లేని కార్పొరేషన్ మాత్రమే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకి ఇచ్చారని జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ గౌతమ్ కుమార్ మండ్డిపడ్డారు. ఉరవకొండ నియోజవర్గంలో ఈ ప్రభుత్వం సామాజిక న్యాయాత్ర పేరుతో బస్సుయాత్ర చేయడానికి కనీసం అర్హత కూడా లేదన్నారు. ఎస్సీ ఎస్టీ, బీసీలకు ఏమీ చేయని వైసీపీ ప్రభుత్వం నేరుగా ముందుకు రాలేక బస్సు యాత్ర పేరుతో రోడ్లపై వస్తుందన్నారు. జగన్ రోడ్లపైకి రావాలంటే పరదాలల మధ్య వస్తున్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు గడప గడపకు ప్రజల మధ్య కొస్తే ఎక్కడెక్కడ ప్రజలు నిలదీశారు. ఈవైసీపి ప్రభుత్వంలో సామాజిక న్యాయం అనే పదానికి విలువ లేదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా పోయిందని ఉపాధి అవకాశాలు లేక గ్రామీణ ప్రాంత కుటుంబాలన్నీ ఇతర రాష్ట్రాలకు వరుసలు పోతున్నారని తెలియచేశారు. వర్షాలు సరిగా లేక పంటలు ఎండిపోయి రైతుల ఆత్మహత్య శరణమని బాధపడుతూ ఉంటే వారిని ఆదుకునే ప్రయత్నాలు చేయకుండా రాష్ట్రంలో షికారుకెళుతున్నట్టు వైసిపి నాయకులు మాత్రం వెళు న్నారాన్నరు. ప్రజలకు న్యాయం చేయాలని ఆదుకోలేని పక్షంలో ప్రజలే ప్రభుత్వానికి వచ్చే ఎన్నికలలో బుద్ధి చెప్తారని తెలిపారు. నిన్నటి రోజున సామాజిక న్యాయ బస్సుయాత్ర బస్సు యాత్రలలో కొద్ది మంది వైసిపి నాయకులు విలేకరుల మీద దాడి చేయడం సరి కాదన్నారు. ఈనాడు విలేఖరి ఎర్రి స్వామి, భీమప్ప, మంజునాథ్ మరి ఫోటోగ్రాఫర్లు మీద ఉద్దేశాపూర్వకంగా నిన్నటి రోజున దాడి చేయడానికి జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

## శేరిలింగంపల్లి జనసేన పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు




**శేరిలింగంపల్లి, జనవరి 9** : నియోజకవర్గ ఇంఛార్జి డాక్టర్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు రంగవల్లికల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశేషంగా మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు నానాటికీ మర్చిపోతున్న నేటి యువత రంగవల్లికల ఆవశ్యకత గురించి తెలియచేసి ముగ్గులలో ఒక సైన్స్ దాగి ఉన్నదని అది ఏకాగ్రతకు మానసిక ప్రశాంతతకు దోహదపడతాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా పాల్గొన్న సుజాత కాజా, ప్రభావతి మాట్లాడుతూ మహిళలు రాజకీయం ముందుకు ఎదగటానికి జనసేన పార్టీ ఒక గొప్ప వేదిక అని సమాజంలో ఉన్న సమస్యలపై రాజకీయ అవగాహన కలిగి ఉండాలన్నారు. రంగ వల్లికల పోటిలో పాల్గోన్న మహిళలందరికి బహుమతులు అందజేసి నియెజకవర్గ ప్రజానీకానికి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పట్టవా..?



**అనంతపురం, జనవరి 9** : జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటమంతి కార్యక్రమంలో భాగంగా నగరంలోని స్థానిక రెండవ డివిజన్ వినాయక నగర్‌లో పర్యటించి ప్రజలతో మమేకమై అక్కడ సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక వినాయకనగర్‌లో మురుగునీటి వ్యవస్థ పూర్తిగా దెబ్బ తినిందని రోడ్లపై ఎక్కడ చూసినా మురుగునీరు ప్రవహిస్తుందని అనంత వెంకట్రామిరెడ్డి 2019 ఎన్నికల వాగ్దానాలలో భాగంగా నగరానికి అంతర్భాగ డ్రైనేజీని తీసుకొస్తానన్నాడని అధికారంలోకి వచ్చి 5 సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఆ వైపు అడుగులు వేయలేదనిఅంటూ దీనికి తోడు పారిశుద్ధ కార్మికుల సమ్మెతో కాలనీలో చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోయి కాలనీలో దుర్వాసనతో ప్రజారోగ్యం దెబ్బ తినే పరిస్థితులు ఉన్నాయని వైకాపా ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు నెరవేర్చలని లేనియెడల జనసేన టిడిపి ప్రభుత్వం స్థాపనతో వారి సమస్యలు నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు జనసేన మద్దతు



**గజపతినగరం, జనవరి 9** : న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడిల, ఉద్యోగుల సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని గజపతి నగరం జనసేన సమన్వయ కర్త మర్రాపు సురేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పని చేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులకు విద్యా శాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి.. 10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్, గ్రాట్యూటీ కల్పించాలి. మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలన్నారు. అంగన్వాడీల సమ్మెకు, సమ్మెకు సంఘీభావం తెలిపారు. అంగన్వాడి, ఉద్యోగుల అండగా జనసేన పార్టీ నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యక్రమాల ప్రధాన కార్య దర్శిలు బాబు పాలూరి, జనసైనికులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు కొత్త బట్టలు అందజేత




**గాజువాక, జనవరి 9** : గాజువాక పట్టణంలో ఉన్న డిసైర్ అనాధ ఆశ్రమంలో ఉన్న అనాధ పిల్లలకు కొత్త బట్టలు పంపిణీ చేసారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా అనాధ పిల్లల కళ్ళల్లో వెలుగులు నింపాలని, వారు సంతోషంగా పండుగ జరుపుకోవాలని కొత్త బట్టలు అందించామన్నారు. అడిగిన వెంటనే ఆర్థిక సహకారం అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ తరుపున దాతల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం రెండో స్థానం

- **జగన్ పాలనలో రైతుకు ఉరి ఇరిగేషన్ బలి**
- **చీకట్లో రాష్ట్ర యువత భవిష్యత్తు**
- **సంక్షేమం కాదు.. సంక్షోభంలో రాష్ట్రం**
- **మూడు నెలల్లో ప్రజా రాజధాని నిర్మాణం**



**పర్చూరు, జనవరి 8 :** అన్నపూర్ణగా పేరొందిన ఆంధ్రప్రదేశ్, జగన్ పాలనలో కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉందని, ఇరిగేషన్ వ్యవస్థను బలి చేసి, రైతులకు ఉరి వేశారని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ, వైసిపి పాలనలో విధ్వంసం.. అరాచకం తప్ప, ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. అసమర్థ ముఖ్యమంత్రి వల్ల ఒక రాష్ట్రం, ఒక తరం, కోట్ల మంది ప్రజలు ఇంతగా నష్టపో యిన సందర్భం దేశంలో మరెక్కడా లేదన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టి, రాష్ట్రాన్ని కూల్చేశాడన్నారు.

**ఇరిగేషన్ బలి**

ఇరిగేషన్ వ్యవస్థను నాశనం చేసి, రైతన్నలను బలి చేసి.. వ్యవసాయ శాఖను మూసేశారన్నారు. హార్టికల్చర్ రైతు రోడ్డున పడ్డాడని, ధాన్యం రైతు దగా పడ్డాడన్నారు. పచ్చని రాష్ట్రంలో నేడు రోజుకు, ముగ్గురు రైతుల ఆత్మహత్యలు చేసు కుంటున్నారన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా, రైతులు రోడ్డున పడ్డారన్నారు.

**జగన్ రికార్డ్**

రాష్ట్రాన్ని కౌలు రైతు ఆత్మహ త్యలలో రెండో స్థానంలో.. రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానంలో.. రైతు అప్పుల్లో దేశంలో మొదటి స్థానంలోకి తెచ్చి, జగన్మోహన్ రెడ్డి రికార్డు నెలకొల్పాడని ఎమ్మెల్యే ఏలూరి ఎద్దేవా చేశారు. ధాన్యం కొనే వారు లేరు.. డ్రిప్ సబ్సిడీలు రాక.. మద్దతు ధర మాటే లేక, అన్నదాతకు భరోసా లేకుండా చేశారన్నారు. రైతు ద్రోహి జగన్‌ను, రైతు లోకం క్షమించదన్నారు.

**ఇరిగేషన్ సర్వ నాశనం**

తిక్కలోడు తిరునాళ్లకు వెళితే ఎక్కాదిగా సరిపోయిందన్నట్లు, జగన్ రివర్స్ టెండర్ల పేరుతో ఇరిగేషన్ ను నాశనం చేశాడన్నారు. ఈ ముఖ్యమంత్రికి సాగు కష్టం, నీటి విలువ తెలుసా? అని ప్రశ్నించారు. పట్టిసీమ కడితే చంద్రబాబు మీద కోపంతో, దాన్ని పాడు పెట్టాడన్నారు. బుద్దున్నోడు ఇలా చేస్తాడా?అని ప్రశ్నించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరాన్ని గోదాట్లో కలిపేశాడని మండిపడ్డారు. జగన్ చేసిన నిర్వాకం వల్ల ఎంత నష్టం జరిగిందో, ప్రజలందరూ ఆలోచించాలన్నారు. ప్రాజెక్టులు కాదు కదా.. కనీసం కాలువల్లో పూడిక, తీయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. కాంట్రాక్టర్లే ప్రభుత్వాన్ని బ్లాక్ లిస్టులో పెట్టడం సిగ్గు సిగ్గు అని, ఈ ప్రభుత్వం పనితీరు ఏమిటో, అర్థం అవుతుందన్నారు.

**చీకట్లో యువత భవిత**

జగన్ పాలనలో ప్రధాన బాధితులుగా యువత మిగిలారన్నారు. మన బిడ్డల జీవితాలు, అంధకారంలో మగ్గుతున్నాయన్నారు. ఒక్క డిఎస్సీకి దిక్కు లేదని, పోలీసుల ఉద్యోగాలు భర్తీ కాలేదని, పెట్టుబడులు లేవని, తెదేపా ప్రభుత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువస్తే.. జగన్ మాఫియా తెచ్చాడని, చంద్ర బాబు పెట్టుబడులు తెస్తే.. జగన్ ప్రభుత్వం టెర్రరిజం తెచ్చి, కంపెనీలను తరిమేశాడని ఆరోపించారు. చంద్రబాబు ఉద్యోగాలు తెస్తే.. జగన్ గంజాయి తెచ్చాడన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో, నిరుద్యోగుల కు టీచర్ ఉద్యోగాలు ఇస్తే.. జగన్ వాలంటీర్ ఉద్యోగాలు, మటన్ మార్ట్ ఉద్యోగాలు ఇచ్చాడని, ఎద్దేవా చేశారు.

**సంక్షేమం కాదు.. సంక్షోభం**

పన్నుల బాదుడుతో, రాష్ట్ర ప్రజల రక్తం పీల్చుతూ కూడా, మిమ్మల్ని ఉద్ధరిస్తున్నా అనే మాయగాడు జగన్ అని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్ మెంట్ కట్, రైతు సబ్సిడీలు కట్, దళిత, బిసిల పథకాలు కట్. ఇలా ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 100కు పైగా సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేశాడన్నారు. అందుకే ప్రజలు మూడు నెలల్లో ఈ జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేయబోతున్నారన్నారు.

**ఎవరికో పుట్టిన బిడ్డకు..**

జగన్ తీరు ఏంటంటే, ఎవరికో పుట్టిన బిడ్డకు తాను తండ్రి అంటాడని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లు కడితే, అతను రంగులు వేసుకుంటాడని, ప్రాజెక్టులు కడితే, అతని పేరు రాసుకుంటాడన్నారు. మీ పొలం సర్వే రాళ్ల మీద జగన్ బొమ్మేంది? అదే మన్నా ఆయన తాత సొమ్మా? మీ పట్టా పాసుపుస్తకాలపై జగన్ బొమ్మ ఎందుకు? అమ్మ తరుపు చుట్టమా..? నాన్న తరుపు చుట్టమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు విశ్వసనీయత నాతో పుట్టిందని చెప్పు కొచ్చి, మడమతిప్పడం తెలియదని, మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని, కేసుల కోసం రాజీపడి, మొదటి డిల్లీ మీటింగ్ లోనే, మెడలు టపీమని దించాడని ఇదీ జగన్ విశ్వసనీయత అన్నారు. మద్యపాన నిషేధం అని మహిళలను నమ్మించి.. ఏకంగా సొంత బ్రాండ్స్ పెట్టి, బూమ్ బూమ్ అమ్ముతున్నాడన్నారు.

**విజన్..**

మన రాష్ట్రానికి హైదరాబాద్ లాంటి ఒక నగరం ఉండాలి. అప్పుడే ఆదాయం, ఉద్యోగాలు, ఉపాధి లభిస్తుందని, నేడు తెలంగాణ టాప్ స్టేట్‌గా ఉండడానికి, చంద్రబాబు విజన్ కారణమన్నారు. చంద్రబాబు తరువాత వచ్చిన సిఎంలు అన్నీ కూల్చివేసి ఉంటే.. ఈ సైకోలా ఆలోచించి ఉంటే హైదరాబాద్ నగరం ఉండేదా? అని ప్రశ్నించారు. మూడు నెలల తరువాత అమరావతే మళ్లీ క్యాపిటల్ అని, అద్భుత రాజధాని అమరావతిని కట్టి తీరతామన్నారు.

## ఎస్టీ కమీషన్ బోయ వాల్మీకులకు అమ్ముడుపోయింది

**ఆదివాసీ జెఏసి**



**గూడెం కొత్తవీధి, జనవరి 8 :** ఎస్టీ కమీషన్ బోయ వాల్మీకులకు అమ్ముడుపోయిందని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ ఆరోపించారు. రాయలసీమ ప్రాంతంలో బీసీలుగా ఉన్నా బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో కలిపినా ఎటువంటి అభ్యంతరం లేదని ఎస్టీ కమీషన్ ఇచ్చిన నివేదిక ప్రకారమే బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కలపాలని అసెంబ్లీ తీర్మాణం చేస్తున్నట్లు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రే ప్రకటించారు. బోయవాల్మీకీ కులస్తులు రాజకీయంగా,సామాజికంగా, ఆర్ధికంగా చాలా బలమైనవారు. దాంతో ప్రభుత్వ పెద్దలకు, అప్పటి ఎస్టీ కమీషన్ కు కోట్లాది రూపాయలు ముట్టినట్లు సమాచారం.ఎస్టీ కమీషన్ చైర్మన్ కుంభ రవిబాబుకు గవర్నర్ కోటా ద్వారా ఎమ్మెల్సీ పదవి, 2024 లో తిరిగి ప్రభుత్వం వస్తే గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పదవి కట్టబెట్టడానికి శఖల శాఖ మంత్రి సజ్జల రామక్రిష్ణ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిసిందని, దానిలో భాగంగా కుంభ రవిబాబుకి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి లభించింది.రాష్ట్రంలో ప్రత్యేకంగా ఎస్టీ కమీషన్ ఏర్పాటు చేస్తే చైర్మన్ పదవి షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసీలకే కేటాయించాలని ఆదివాసీ జెఏసీగా డిమాండ్ చేస్తే, ప్రభుత్వం షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసీలకే చైర్మన్ పదవని జిఓ నెం76ని విడుదల చేసింది,కానీ చివ రకి ఆ పదవి గుంటూరుకు చెందిని నాన్ షెడ్యూల్డ్ ప్రాంతానికి చెందిన మైదాన గిరిజనుడికి కట్టబె ట్టారు. షెడ్యూల్డ్ ప్రాంత పరిపాలనధికారం గవర్నర్ ది.ఆ గవర్నర్ కోటాలో పదవి కుంభ రవి బాబుకు కేటాయించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తిరిగి చేపడితే కుంభ రవిబాబు గిరి జన సంక్షేమ శాఖమంత్రి.జిఓ నెం 3 మీద సుప్రీంకోర్ట్ లో సరిగా వాదించకపోవడంతో జిఓ నెం 3ని కొట్టివేసింది. రాష్ట్ర ప్రభుత్వం సరిగా స్పందించకపోవడం వల్లనే జిఓ నెం 3 రద్దు అయ్యింది. ఇంత జరుగుతున్నా ఆదివాసీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులు, అన్ని పార్టీలలో ఉన్న పెద్దలు మాట్లాడకపోవడం రాజకీయ స్వార్ధమా?అని ప్రశ్నిస్తూ ప్రభుత్వాలు చేసే ప్రజా వ్యతిరేఖ కార్య కలాపాలను వ్యతిరేఖించకపోతే మీరెందుకు రాజకీయాలలో ఉన్నట్లని, మీకెందుకు పదవులు కావాలో చెప్పాలని డిమాండ్ చేస్తూ ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని, వారికి సమాధానం చెప్పే సమయం వచ్చినప్పుడు చెబుతారని, అంతే కానీ మీ స్వార్ధాలకు ప్రజల్ని భ్రమల్లో ముంచొద్దని ఆయన హితువు పలికారు.

## అంగన్వాడీలకు భోజన వితరణ



**చింతపల్లి, జనవరి 8 :** అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల సాధనకై గడచిన 28 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందని ఆ పార్టీ చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు అన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై గడచిన 28 రోజులుగా రోడ్లపై నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలను ఈ వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో అంగన్వాడీలను పట్టించుకోకపోవడంతో ఇతర పార్టీలు రాజకీయ నాయకులు పలు సంఘాల ఉద్యోగులు అంగన్వాడీలకు సంఘీభావం తెలుపుతున్న విషయం పాఠకులకు తెలిసిందే. ఈ క్రమంలో ప్రతిరోజు వివిధ మారుమూల గ్రామాల నుంచి వచ్చి నిరవధిక సమ్మెలో పాల్గొంటున్న అంగన్వాడీలకు భోజన వితరణ చేయాలన్న సదుద్దేశంతో స్థానిక తెదేపా నాయకుడు ఆనందరావు, వరహాలమ్మ దంపతులు సోమవారం సుమారు 300కు పైగా ఉన్న అంగన్వాడీలకు భోజన వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ఎల్లప్పుడూ సేవ చేస్తున్న అంగన్వాడీలకు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీను మరవడంతో ఆ హామీని నిలబెట్టుకోవాలని అంగన్వాడీలు చేస్తున్న సమ్మెను అనగదొక్కాలనే వైకాపా ప్రభుత్వ విధానాల వల్లనే అంగన్వాడీలు సుమారు 28 రోజులుగా రోడ్లపైకి రావడం జరిగిందని, ఇటువంటి పరిస్థితిని కల్పించిన వైకాపాను గద్దె దింపే సమయం దగ్గరలోనే ఉందని వారు జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా పంచాయతీ వార్డు సభ్యురాలు రీమల ఝాన్సీ రాణి, తెదేపా నాయకురాలు స్వర్ణ, బూత్ కన్వీనర్లు అరుగుల అనిల్ కుమార్, ముత్యం సత్యనారాయణ, కొర్ర గోవింద్, చిందాడ సాయి, ఆనందరావు కుటుంబ సభ్యులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## దశాబ్దాల కల.. నెరవేరిన వేళ..

- **ఊహించలేదయ్యా.. నువ్వన్నా ఇస్తావని.. అంటూ హర్షం**
- **ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**



**చీరాల, జనవరి 8 :** దశాబ్దాల కల.. నెరవేరినవేళ.. ఎమ్మెల్యే బలరామ్ చేతుల మీదుగా పట్టాలు అందుకొన్న లబ్ధిదారులు ఆనందంతో, హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఊహించలేదయ్యా.. కనీసం నువ్వన్నా ఇస్తావని అంటూ, ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలుపుతూ, మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. చీరాల ఎన్.ఆర్.అండ్ పి.యం.హైస్కూల్ ఆవరణలోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో జరిగిన, సి.జె. ఎఫ్.ఎస్. అసైన్మెంట్ భూముల పట్టాలు, చీరాల మునిసిపాలిటీలో ఇళ్ళ పట్టాల పంపిణీ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి ముఖ్య అతిధిగా పాల్గొని, వైసీపీ నేతలు, అధికారులతో కలిసి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామ్ మాట్లాడుతూ, ఏళ్ల తరబడి సమస్యగా ఉన్న అసైన్మెంట్ భూములకు, నేడు పట్టాలు పంపిణీ చేయడం ఎంతో ఆనందంగా ఉందని, మొత్తంగా 194 మంది లబ్ధిదారులకు పట్టాలు నేడు పంపిణీ చేయడం, ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ సరోజినీ, తహసీల్దార్ ప్రభాకరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఇడి అర్జున్ నాయక్, వైస్ చైర్మన్లు బొనిగల జైసన్ బాబు, శిఖా కొల్లి రామసుబ్బులు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి చీరాల మండల అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు సల్లూరీ అనిల్, జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, బండారు శివ పార్వతి, పట్టణ వైస్ ప్రెసిడెంట్ మొగిలి బాబ్జీ, బత్తుల అనిల్, కంపా అరుణ్, గుంటూరు ప్రభా కరరావు, కలవకూరి యానాది రావు, నాదెండ్ల కోటేశ్వర రావు, బుర్ల మురళి, ఎస్టీ సెల్ నల్లబో తుల రాజ్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ బోయిన కేశవులు, పృధ్వీ ధనుంజయ, గుంటూరు వెంకట సుబ్బా రావు, గుమ్మడి చిన్న బాబు, పర్వతనేని శ్రీనివాసరావు, షేక్ ఆజాద్, చావలి వాసు, షేక్ మస్తాన్, దుడ్డు మార్క్, బక్కా శివప్రసాద్రెడ్డి, గుర్రం బుజ్జి, తదితర నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కాపు సేవా ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

- **కాపు సేవా ట్రస్ట్ అల్పాహార విందు కార్యక్రమానికి విశేష స్పందన**
- **భవన నిర్మాణ, అసంఘటిత కార్మికులకు అల్పాహార విందు**



**చీరాల, జనవరి 8 :** జనసేన పార్టీ నేత రావూరి బాలాజీ ఆధ్వర్యంలో, కొనసాగుతున్న కాపు సేవా ట్రస్ట్ సామాజిక సేవలు ప్రశంసనీయమని, నేటి యువతకు స్ఫూర్తి దాయకమని చీరాల ప్రజలు అభినందిస్తున్నారు. స్వర్గీయ రావూరి వెంకటసుబ్బయ్య, మీనాక్షమ్మల జ్ఞాపకార్థం, చీరాల కాపు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో, డొక్కా సీతమ్మ స్ఫూర్తితో, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకనుగుణంగా, నిరంతరం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలలో భాగంగా, వరుసగా ఆరో సోమవారం చీరాల భవన నిర్మాణ, అసంఘటిత కార్మిక శ్రేణులకు, మున్సిపల్ పరిధిలోని, 6వ వార్డు మాజీ కౌన్సిలర్ పేగు దారం దాసు ఇంటి వద్ద, వినాయకుడి గుడి దగ్గర రజక బజార్ నందు, నిర్వహించిన అల్పాహార విందు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ట్రస్ట్ వ్యవస్థాపకులు రావూరి వెంకటేశ్వర్లు, కోటేశ్వరమ్మల నిర్వహణలో, జన సేన పార్టీ నేత రావూరి బాలాజీ ఆధ్వర్యం లో నిర్వహించిన, జనసైనికుల సమష్టి కృషితో, భవన నిర్మాణ కార్మికులకు, ప్రజలకు ఏర్పాటు చేసిన అల్పాహార విందు కార్యక్రమం విజయవంతమైంది. పెద్ద సంఖ్యలో హాజరైన భవన నిర్మాణ కార్మికు లకు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా, నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. కాపు సేవా ట్రస్ట్ సేవలను ప్రశంసిస్తూ, ట్రస్ట్ నిర్వాహకులను, జనసైనికులను, ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రావూరి బాలాజీ, ఆలా శ్రీధర్, ఆర్ కె నాయుడు, బూడిద వరం, బాసి పైడి రెడ్డి, కాటం గారి బ్రహ్మయ్య, షేక్ భాషా, వంగవల్లి భాగ్యలక్ష్మి, జి.కా ళికా, కారంపూడి పద్మిని, వీర మహిళలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## విధులకు హాజరుకండి అంటూ ఇచ్చిన నోటీసును తగలబెట్టిన అంగన్వాడీలు


**గూడెం కొత్తవీధి, జనవరి 8 :** మండలంలో ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్‌కి విధులకు హాజరు కావాలని ఇచ్చిన నోటీసులు దగ్ధం చేసారు. అంగన్వాడీలు నేటికీ 28రోజులు అయిన వారి సమస్యలు పరిష్కారం చేయకుండా ఎస్మాను ప్రయోగిస్తూ ప్రభుత్వం జివో నెంబర్ 2,జారీ చేయడం జరిగింది.నేడు విధులకు హాజరు కావాలని నోటీసులు ఇవ్వడకి సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తూ వారి ఇచ్చిన నోటీసులు, జివో కాపీని దగ్ధం చేసారు. ఈ సందర్భంగా బుజ్జి బాబు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్, సమస్యలు పరిష్కారం చేయకుండా ఎస్మాను, ప్రయోగించడం నోటీసులు ఇవ్వడం ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకి భయపెట్టినంత మాత్రన అంగన్వాడీ కార్యకర్తలు విధులకు హాజరు అవుతారు అనుకోవడం ప్రభుత్వం భ్రమ అని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు పట్టుదలతో వారి సమస్యలు పరిష్కారం కోసం పోరాడుతున్నారు. ప్రభుత్వనికి చేతనైతే వారి న్యాయమైన డిమాండ్స్, పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యునియాన్ ప్రాజెక్టు అధ్యక్ష



కార్యదర్శులు అప్పలనర్స, వెంకటి, జయ, సిఐటియు మండల కార్యదర్శి జి సత్యనారాయణ గిరిజన సంఘం అధ్యక్ష, కార్యదర్శి ఎం చంటి బాబు, కొర్ర బాలయ్య, గెమ్మెల పరమేశ్వరవు, ఇతర అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాక్సెస్ హెల్త్ ఇంటర్నేషనల్ సీఈవోగా డాక్టర్ కృష్ణారెడ్డి

- **డైరెక్టర్ల బోర్డులోకి డాక్టర్ స్టెన్ వెర్మండ్**





**హైదరాబాద్, జనవరి 8 :** ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన యాక్సెస్ హెల్త్ ఇంటర్నేషనల్ రెండు ముఖ్యమైన మార్పులు చేసింది. ఆసియా, మిడిల్ ఈస్ట్, నార్త్ ఆఫ్రికాలో ప్రెసిడెంట్‌గా ఉన్న డాక్టర్ ఎన్ కృష్ణారెడ్డి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. ఈయన అనుభవజ్ఞుడైన కార్డియాలజిస్ట్. 1997లో కేర్ హాస్పిటల్స్‌ను సహ-స్థాపించారు. అదే సమయంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌గా యేల్ యూనివర్శిటీ అన్నా ఎంఆర్ లాడర్ పబ్లిక్ హెల్త్ ప్రొఫెసర్, పీడియాట్రిక్ మెడిసిన్, ఇన్ఫెక్షియస్ డిసీజ్ ఎపిడెమియాలజీలో ప్రముఖ వ్యక్తి డాక్టర్ స్టెన్ వెర్మండ్ ను నియమించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవస్థాపక సీఈవోగా, చైర్‌గా డాక్టర్ విలియం హాసెల్టైన్ సహకారం ఉంటుందన్నారు. పదిహేను సంవత్సరాల క్రితం వేసిన పునాది, అభివృద్ధి చెందుతున్న ఆరోగ్య సవాళ్లు మా విజన్ కు మార్గనిర్దేశం చేస్తుందన్నారు. డాక్టర్ వెర్మండ్ యేల్, గ్లోబల్ వైరస్ నెట్‌వర్క్‌లో కీలక పాత్ర పోషించారు. హెచ్ఐవీ/ఎయిడ్స్, కోవిడ్-19 పరిశోధనలో ఆయన పాత్ర ఎనలేనిది. ఈ సందర్భంగా డాక్టర్ వెర్మండ్ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ లేని ప్రాంతాలలో ఆరోగ్య వ్యవస్థ ప్రభావాన్ని మెరుగుపరచడం యాక్సెస్ హెల్త్ లక్ష్యమన్నారు. బోర్డులో పని చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. 2024లో ప్రపంచ సవాళ్లు, పర్యావరణ మార్పుల మధ్య యాక్సెస్ పాత్ర కీలకమైనదని పేర్కొన్నారు. ఇది ప్రముఖ ఆరోగ్య వ్యవస్థల పరిశోధన, ఆవి ష్కరణ సంస్థ. ప్రభుత్వాలు, ప్రైవేట్ రంగాల పరిశోధకులతో ప్రపంచవ్యాప్తంగా భాగస్వామ్యం కలిగి ఉంది. న్యూఢిల్లీ, హైదరాబాద్, సింగపూర్, దుబాయ్‌లలో కార్యాలయాలు కలవు. ఇది పాలన, చెల్లిం పుదారులు, ప్రొవైడర్లు, కమ్యూనిటీ, సమాచార వ్యవస్థలను కవర్ చేసే ఆరోగ్య వ్యవస్థలకు సమగ్ర విధానాన్ని చెబుతుంది. ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (భారతదేశం ఫ్లాగ్‌షిప్ పబ్లిక్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్), హెల్త్ సిస్టమ్స్ రెసిలెన్స్ కోసం గ్లోబల్ లెర్నింగ్ కోలాబరేటివ్, ఆసియా పసిఫిక్ కార్డియోవాస్కులర్ డిసీజ్ అలయన్స్, ఇండియా హెల్త్ సిస్టమ్స్ సహకారం, జ్ఞాన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం కోసం భారత రాష్ట్ర ప్రభుత్వాలకు సాంకేతిక సహాయం ముఖ్యమైన కార్యక్రమాలలో ఉన్నాయి. మరిన్ని వివరాల కోసం దయచేసి www.accessh.orgని సందర్శించండి.

## ఫుడ్ సేఫ్టీపై సమావేశం నిర్వహించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



**హైదరాబాద్, జనవరి 8 :** గ్రేటర్ హైదరాబాద్‌లో సోమవారం జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఫుడ్ అండ్ సేఫ్టీ సమావేశం జరిగింది. హోటల్స్‌లో కల్తీ ఆహారం విక్రయాల నియంత్రణపై కార్పొరేటర్‌లతో హైదరాబాద్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హైదరాబాదలోని పరిసర ప్రాంతాలలోని ప్రజలకు మంచి ఆహారం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై, ఆహార శుభ్రతపై అధికారులు, కార్పొరేటర్‌లతో చర్చించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ స్నేహ శబరిష్, రహ్మత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే బలరామ్ సుడిగాలి పర్యటన



**చీరాల, జనవరి 8 :** నియోజకవర్గ వ్యాప్తంగా, చీరాల మున్సిపల్, మండల పరిధిలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించేందుకు, ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి సుడిగాలి పర్య టన చేశారు. చీరాల మండలం జాండ్రపేట పరిధిలో, నిత్యావసర వస్తువుల బియ్యం పంపిణీ వాహ నాన్ని, ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి ఆకస్మికంగా సందర్శించారు. ప్రజలకు అందుతున్న సరుకులు సక్రమంగా అందుతున్నాయో, లేదో అని ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. చీరాల ముని సిపల్ 31వ వార్డు పరిధిలోని, చిన్నపిల్లల పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించారు. మసీదు సెం టర్ నందు జరుగుతున్న డ్రైనేజీ, సిమెంట్ రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించి, అధికారులకు పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. చీరాల మండలం జాండ్రపేట పరిధిలో దేవాంగ భవనం స్థలాన్ని, ఎమ్మెల్యే బలరామ్ పరిశీలించారు. చీరాల మండలం తోటవారి పాలెం పంపింగ్ స్కీం పరిధిలో ఉన్న, పంట పొలాల కోసం నీరు, 10 రోజుల పాటు 24 గంటల ఉచిత కరెంట్ కోసం, రైతులు ఆశ్రయించగా, ఎమ్మెల్యే స్పందించి వెంటనే అధికారులతో మాట్లాడి, నీరు 10 రోజుల పాటు ఉచిత కరెంట్ ఇవ్వమని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కార్పొరే షన్ సహకారంతో, ఎన్ఎస్‌కెఎఫ్‌డీసీ పథకం కింద, మంజూరు చేసిన సెప్టిక్ ట్యాంక్ వాహనాలను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు.ఆయా కార్యక్రమాలలో ఆర్.డి.ఓ. సరోజినీ, ఎస్.సి. కార్పొరే షన్ ఈ.డి.అర్జున్ నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు తదితర వైసిపి నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా సమాజ్ వాదీ పార్టీ

**పాడేరు నియోజకవర్గ సమాజ్ వాది పార్టీ నూతన ఇన్చార్జి మినుముల రాంబాబు**



**చింతపల్లి, జనవరి 8 :** సమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా తమ సమాజ్ వాది పార్టీ పని చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంగా నిర్వహించిన పాడేరు నియోజకవర్గం సమాజ్ వాది పార్టీ నూతన సమన్వయకర్తల సమావేశాన్ని రైల్వే కోడూరు సమన్వయకర్త విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమాజ్ వాదీ పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో 175 స్థానాలలో పోటీ చేసేందుకు పిలుపునిచ్చిందని, ఈ క్రమంలోనే రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని, అదే విధంగా అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గంలో తమ పార్టీ నూతన కార్యవర్గ సభ్యుల నియామకాన్ని చేపట్టామన్నారు. పార్టీ నూతన సమన్వయకర్తల ఎంపికలో భాగంగా పాడేరు నియోజకవర్గ సమాజవాది పార్టీ ఇన్చార్జిగా మినుముల రాంబాబుని ఎంపిక చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఐదు మండలాల మండల అధ్యక్షులను, సమన్వయకర్తలను నియమించారు. ఏజెన్సీ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయని, గిరిజనులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటున్న, వాస్తవంగా అవేమీ కనిపించట్లేదని, ఇక్కడ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టే విధంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. పుష్కలంగా అటవీ సంపద ఉన్న ఇక్కడ గిరిజనులు వాటిని అనుభవించలేకపోతున్నారని, అంతేకాకుండా గిరిజన చట్టాలు హక్కులను నిర్వీర్యం చేసేలా ప్రస్తుత ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని, వాటిని రూపుమాపేందుకు తమ సమాజ్ వాదీ పార్టీ పని చేస్తుందన్నారు. తమ పార్టీ విధివిధానాలను నియోజకవర్గ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు తీసుకువెళ్లడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉత్తరాంధ్ర సమన్వయకర్త జే విజయ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన గురవయ్య, రాష్ట్ర బ్రిగేడ్ అధ్యక్షులు తేలుకుట్ల కళ్యాణ్, రాష్ట్ర యువజన నాయకులు చందు యాదవ్, చింతపల్లి, జికే వీధి, కొయ్యూరు, జిమాడుగుల, పాడేరు మండలాల నూతన మండల అధ్యక్షులు సమన్వయకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీది దుష్ప్రచారం

- జనసేన నుంచి వైసీపీలోకి ఎవరూ చేరలేదు
- విజయవాడ జనసేన పార్టీ 40వ డివిజన్ క్రియాశీలక సభ్యత్వ నమోదు సమన్వయకర్త, రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి హనుమాన్ ధ్వజం



**విజయవాడ, జనవరి 8 :** జనసేన పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి నిన్న వైఎస్ ఆర్సిపి పార్టీలో ఎవ్వరు చేరలేదని విజయవాడ జనసేన పార్టీ 40వ డివిజన్ క్రియాశీలక సభ్యత్వ నమోదు సమన్వయకర్త, రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి హనుమాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీది దుష్ప్రచార మని, కావాలనే వైసీపీ కార్యాలయంలో మేయర్ భాగ్యలక్ష్మి పశ్చిమ సమన్వయకర్త ఆసిఫ్ ఒక పది మందిని బ్యారేజ్ కింద బిక్షాటన చేసు కునే వాళ్ళును తీసు కొచ్చి కండువా వేసి జనసేన నుండి వైసీపీలో చేరి కానీ డ్రామాలాడుతున్నారని, జనసేన పార్టీ చేనేత విభాగ రాష్ట్ర కార్యదర్శి 40 డివిజన్ కోఆర్డినేటర్ హనుమాన్ మండిపడ్డారు. మీకు నిజంగా దమ్ము ంటే జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం వారికి ఉన్నాయా లేవా అనేది మీరు వారి కార్డులు చూపండి అని ప్రశ్నించారు. మేయర్ భాగ్యలక్ష్మి. సమన్వయకర్త ఆసిఫ్ పిచ్చిపిచ్చి పను లు చేయడం మానేసి పంజా సెంటర్లో ఫుడ్ కోర్టును ఆపే పని మీద దృష్టి సారించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేస్తే శాంతి భద్రతల సమస్యలతో పాటు పశ్చిమ నియోజక వర్గంలో చాలా మంది చిరు వ్యాపారస్తులకు నష్టం కలుగుతుందని తక్షణమే ఫుడ్ కోర్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 3 షాపులకు వేలం నిర్వ హిస్తే ఒక్కొక్క షాపుకు 16 లక్షల రూపాయలు చెల్లించాలని, కానీ మేయర్ భాగ్యలక్ష్మి కనుసన్నల్లో అందరినీ రింగు చేసి కార్పొరేషన్ ఖజానాకు గండి కొట్టి కేవలం ఒక్కొక్క షాపు 5 లక్షల రూపాయ లకే కేటాయించారని బయట ప్రచారం జరుగుతుందన్నారు. అంటే మూడు షాపుల మీద కార్పొరే షన్‌కు 33 లక్షల రూపాయల నష్టమని, మరి ఇందులో మేయర్‌కి, అధికారులకు మిగతా నాయకు లకు ఎంత వాటాలు అందాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పశ్చిమ నియోజకవర్గం లో జనసేన పార్టీ జెండాను చూసిన ఇన్చార్జి పోతిన వెంకట మహేష్‌ని చూసిన వైసీపీ నాయకులకు వణుకు పుడుతుం దన్నారు.

## ఫ్యాన్ కి ఈసారి ఓటేస్తే ఉరేసుకున్నట్టే

- కరెంట్ బిల్లు యూనిట్లు సాకు చూపించి 95 ఏళ్ల వృద్ధురాలి పెన్షన్ తీసేయడం దుర్మార్గం
- ఓట్లు కోసం జగన్ ఎంత దుర్మార్గం చేయడానికి వెనకాడరు
- నేర ప్రవృత్తి కలిగిన గోదావరి బాబుకి నగర బహిష్కరణ విధించాలి



**విజయవాడ, జనవరి 8 :** ఇంటింటికి రాబోయే మన జనసేన టిడిపి ప్రభుత్వ కార్యక్రమంలో భాగం గా 35వ డివిజన్‌లో అధ్యక్షులు ఎన్ఎస్ ప్రదీప్ రాజ్ మరియు డివిజన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యం లో ప్రజ్జున్ పేట, మంచాల వారి వీధి నుండి ఆరంభించి పలు ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలను కలుస్తూ సమస్యలను జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని 95 సంవ త్సరాలు వృద్ధురాలికి పెన్షన్ తొలగించారని మాకు తెలియజేసే ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, జగన్మో హన్ రెడ్డి ఓట్ల కోసం ఎంత నీచానికైనా ఒడిగాడతారని ప్రజల్ని మభ్యపెట్టడానికి మోసం చేయడా నికి పదివేల రూపాయలతో ఒక పథకం ఇచ్చి 15 రకాల పన్నులు వేసి ప్రజల్ని పీడించినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని నిత్యవసర సరుకులు పెట్రోల్ ధరలు రిజిస్ట్రేషన్ చార్జెస్ పెరిగాయని అదే విధంగా బయటికి ఎవరైనా వచ్చి టూవీలర్ మీద తిరిగిన, ఆటోవాలా వాళ్ల మీద కూడా విపరీ తమైన చలాన్లు బాది ప్రజల్ని ఏదో రకంగా హింసిస్తున్నటువంటి ఈ ప్రభుత్వం నుంచి విముక్తి కల గాలన్న, జగన్మోహన్ రెడ్డి పాలన నుంచి ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలకు విముక్తి కలగాలన్న కచ్చితంగా జనసేన టిడిపి పార్టీలకి ప్రజలందరూ కూడా మద్దతు ఇవ్వాలని ఇవ్వకపోతే ఈ రాష్ట్రం నష్టపోతుం దని ప్రజలు ఆ తప్పు చేయొద్దని కూడా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నానని ఫ్యాన్‌కి ఓటేస్తే ఉరేసు కున్నట్టేనని, రాజధాని అమరావతి ఉండాలన్న పరిశ్రమలు రావాలన్న పెట్టుబడులు రావాలన్న యువకులకు మహిళలకు కార్మికులకి రైతులకి మంచి జరగాలన్న జనసేన టిడిపికి ప్రజలందరూ కూడా మద్దతు ఇవ్వాలని సందర్భంగా మేము విజ్ఞప్తి చేస్తున్నామని, పశ్చిమ నియోజకవర్గం లో నిన్న జనసేన నుంచి కొంతమంది వైసీపీలో చేరారని కొన్ని ఫోటోలు వచ్చాయని వారు నిజంగా జనసేన పార్టీ వారేనా లేక ఎక్కడైనా రోడ్డుమీద అడుక్కునే వారిని తీసుకువచ్చి పార్టీలో జాయిన్ చేసుకున్నారా వాళ్లకి నిజంగానే జనసేన సభ్యత్వం ఉంటే మీకు దమ్ముంటే చూపించాలని సవాల్ విసురుతున్నా నని, వైసిపి కార్యాలయంలో మీ ఫోర్ట్వంటీ వేషాలు ఏంటని నిన్నే కదా మీ యొక్క జేబు దొంగని చూసాము కదా నిన్న తెలుగుదేశం జనసేన పార్టీ మీటింగ్ దగ్గరికి వచ్చి అక్కడ ఏదో కల్లబొల్లి మాట లు చెప్తా ఉంటే మా స్థానిక జనసేన నాయకుడు గౌరీ శంకర్ ఇదేంటని ప్రశ్నిస్తే అతని మీద దాడి చేశారని నేను పోలీసులకి కంప్లైంట్ చేశాను అలాగే సిపితో కూడా మాట్లాడామని, గౌరీ శంకర్ మీద దాడి చేసిన వ్యక్తుల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని కూడా ఫిర్యాదు చేశామని, కాంతి రానా టాటా, అలాగే సీఐ సుబ్రహ్మణ్యం కూడా మా నాయకుడి మీద దాడి చేసిన వ్యక్తి గోదావరి బాబు అదే విధంగా 47వ డివిజన్ కార్పొరేటర్ గోదావరి గంగా మరి ఒక వ్యక్తి మీద కూడా కేసు నమోదు చేశారని, వారు ఇచ్చిన తప్పుడు ఫిర్యాదును కూడా పక్కన పెట్టారని, అదేవిధంగా వారు మరింత స్పందించి వారి వృత్తిని మార్చుకుని మంచి మార్గంలో నడిచే విధంగా కఠిన చర్యలు తీసు కోవాలని, లేకపోతే గోదావరి బాబు చేతిలో మరింత మంది సామాన్యులు బలవుతారని, అటువంటి వ్యక్తుల మీద కఠినమైన చర్యలు తీసుకుని నగర బహిష్కరణ చేయాలని కూడా ఈ సందర్భంగా సిపి ని కోరినట్లు తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం ఉంటున్నటువంటి వైసీపీ పార్టీలోని ప్రతి ఒక్కరి చరి త్రలను ప్రజలు తెలుసుకోవాలని, వైసీపీలో ఉన్నదంతా క్రిమినల్స్ అని అటువంటి క్రిమినల్స్‌కి పశ్చిమ నియోజకవర్గ ప్రజలు అండగా నిలవద్దని ఈసారి జనసేన టిడిపి పొత్తుని మీరందరూ కూడా ఆశీర్వదించాలని కోరారు. డివిజన్ అధ్యక్షులు ప్రదీప్ రాజు మాట్లాడుతూ పర్యటన చేస్తుంటే ప్రజలందరూ వారి సమస్యలతో స్వాగతం పలుకుతున్నారని, డ్రైనేజీలు, కాలవలు అసలు తీయడం లేదని అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని, కొంతమంది మహా నాయకులు అధికారం ఉన్న ప్పుడు అభివృద్ధి చేయకుండా ఇప్పుడు కళ్ళబోలికాబుర్లు చెబుతున్నారని, రాబోయే రోజుల్లో వారికి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, నవీన్ రాజ్, సుమన్ నాయక్, వాయి స్ ఆఫ్ మాల మహానాడు వడ్లని శ్యామ్, సోమి గోవింద్, కొరగంజి వెంకటరమణ, పొట్నూరి శ్రీని వాసరావు, రెడ్డిపల్లి గంగాధర్, వెన్నా శివ శంకర్, రజిని, సాబ్ కర్ నరేష్, కృష్ణమోహన్, బోట్టా సాయికుమార్, వసంత్, దాకమ్రి నాగేష్, కార్మికొండ రామకృష్ణ, ధారా రాము, పాలేటి మోహ న్రావు, పులిచేరి రమేష్, బంధి చోడే శ్రీను, జగదీష్, పవన్ కళ్యాణ్, ప్రశాంత్, షాహినా పాల్గొన్నారు.

## దళిత వాలంటీర్లను విధుల నుండి తొలగించడం అన్యాయం



**ఆచంట, జనవరి 8 :** దళిత బిడ్డలను అకారణంగా వాలంటరీ విధుల నుండి తొలగించారని దానికి గల కారణాలను తెలపాలని కోరుతూ దళిత నాయకులు, కొంత మంది వాలంటీర్ లు, లబ్ధి దారులతో కలిసి వాలంటీర్ లు రావి హెప్సిబా, పిల్లి సునీల్ స్థానిక ఎంపిడివో కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ డి.సుహాసిని కలిసి తమకు జరిగిన అన్యా యం గురించి వివరించి తొలగించడానికి గల కారణాలు తమకి తెలిపాలని వారు కోరారు. ఎంపిడివో సానుకూలంగా స్పందించి రెండు రోజుల లో పూర్తి వివరాలతో మీకు అందజేస్తామనీ తెలిపారు. అనంతరం దళిత ఉద్యమ నాయకుడు ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయ నాయకుల కక్షలతో రెండు నెలల చిన్న పిల్లాడిని కలిగి ఉన్న రావి హెప్సిబా ను కారణం ఏమి చెప్ప కుండా తొలగించడం అన్యాయం అని, వారి పట్ల ఇలాంటి చర్యలకు పాల్పడే నాయకుల పట్ల చర్య తీసుకోవాలని అని ముఖ్యమంత్రిని కోరారు. విధుల నుండి తొలగించిన వారికి వెంటనే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు రావి హరీష్ బాబు, పిల్లి చంద్రమోహన్, కలిగితి నరసింహ మూర్తి, పిల్లి అసాపు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క సామాజికవర్గం ఓట్లతోనే విజయం సాధ్యమా..?

- పివిటీజీల గ్రామాల్లోనే కాంగ్రెస్ పార్టీ సభలు, సమావేశాలు
- ఇతర సామాజిక వర్గాల ఓట్లు ఆ పార్టీకి అవసరం లేదేమో...?



**చింతపల్లి జనవరి 8 :** ఏ రాజకీయ పార్టీకైనా ఒకే ఒక్క సామా జికవర్గ ఓట్లతో విజయం సాధించడం సాధ్యమా అని అటు రాజ కీయ పార్టీల నాయకులు, ఇటు ప్రజలు గుసగుసలాడు కుంటు న్నారు. పాడేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే అది సాధ్యమే అని ఆ పార్టీ నాయకులు విశ్వసిస్తున్నారు. రాష్ట్రం లో బలంగా ఉండే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను విభజించి నాడు అటు తెలంగాణ లోనూ, ఇటు ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంగ్రెస్ పార్టీ ఓట మిని చవిచూసి తీవ్రంగా నష్టపోయింది. దీంతో ఆ పార్టీలో ఉండే మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులు అందరూ ఇతర పార్టీలకు వలస వెళ్లడంతో రెండు తెలుగు రాష్ట్రాలలోనూ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా డీలాపడింది. ఈ క్రమంలో తెలంగాణాలో తెదేపా నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఆపద్బాంధవుడులా మారి ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికా రంలోకి తీసుకు వచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే. అదే క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు అంది ంచి అధికారంలోకి తీసుకు రావాలని ఆ పార్టీ అధిష్ఠానం తపన పడుతున్నా, నాయకులు మాత్రం తెలంగాణ ఫలితాలు ఆంధ్రప్ర దేశ్ లోనూ పునరావృతం అవుతాయనే భ్రమలో ఉన్నారు. 2014 ఎన్నికల వరకు ఆ పార్టీ కి తిరుగులేని నాయకుడుగా ఉండి మాజీ మంత్రిగా సేవలు అందించి మన్య ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేసిన పసుపులేటి బాలరాజు పార్టీని వీడి జనసేనలో చేరి పోవ డంతో ద్వితీయ శ్రేణి. నాయకులు అణగారిన పీవీటీజీ వర్గానికి చెందిన వంతల సుబ్బారావును తెరమీదకు తెచ్చింది. నాటి నుంచి ఆయన అభ్యర్థిత్వం వైపే కాంగ్రెస్ అధిష్టానం మొగ్గు చూపుతూ వచ్చింది. 2019లో పాడేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఆయననే బరిలో నిలిపింది. నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థుల విషయంలో మల్లగుల్లాలు పడుతు న్నా, కాంగ్రెస్‌లో మాత్రం ఆ పరిస్థితి లేదు. ఇప్పటికే సుబ్బారావు పేరును కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసింది. అయితే ఒక్క సామాజిక వర్గం ఓట్లతోనే విజయం సాధించాలని తపనతో ఆ పార్టీ నాయ కులు కేవలం పివిటిజి గ్రామాలను ఎంచుకొని సభలు సమావే శాలు నిర్వహించడం ఆ పార్టీ విజయం పై ప్రభావం చూపే ప్రమాదం లేకపోలేదని పలువురు విశ్లేషిస్తున్నారు. ఇతర సామా జిక వర్గాలను కలుపుకుపోవడం లేదని, ఆ పార్టీలోని వారే గుస గుసలాడుకుంటున్న పరిస్థితి. ఇప్పటికే వైసీపీలు సమన్వయకర్తల మార్పు, అభ్యర్థిత్వాల ప్రకటనలతో భగత సామాజికవర్గానికి చెం దిన మత్స్యరాస విశ్వేశ్వర రాజు వైకాపా విజయానికి అన్ని సామా జిక వర్గాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు దూసుకు పోతున్నారు.

## బీజేపీ ఎస్సీ, ఎస్టీ విభాగం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా పూజారి కాంతామణి



**గూడెం కొత్తవీధి, జనవరి 8 :** విశాఖపట్నం నిర్వహించిన బీజేపీ ఓ.బీ.సీ మోర్చా రాష్ట్ర స్థాయి సమా వేశంలో బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి జాతీయ కమిటీ, పార్లమె ంటు సభ్యులు బంగారు లక్ష్మణ్, పార్టీ పెద్దల సమక్షంలో బీజేపీలో చేరిన ఎన్‌హెచ్ఆర్‌పిఎఫ్ (జాతీ య మానవ హక్కుల పరిరక్షణ సంస్థ) జాతీయ అధ్యక్షులు తూము రామచంద్ర నాయుడు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా జీ.కే వీధి మండలం పెదవలస పంచాయతీ చాప్రతిపాలెం గ్రామానికి చెందిన పూజారి కాంతామని ఎస్సీ ఎస్టీ విభాగం రాష్ట్ర మహిళా అధ్యక్షు రాలుగా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి నియమించారు. నాకు ఇచ్చిన ఈ గౌరవాన్ని పార్టీకి రుణపడుతూ త్వరలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రతి మండల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలపై తెలుసుకుంటూ మారుమూల ప్రాంతాల్లో పర్యటించిన ఎప్పటికప్పుడు సమస్యలపై పోరాడుతానని తెలిపారు.

## కుల రాజకీయాలు చేస్తూ గిరిజనుల మనోభావాలు దెబ్బతీయద్దు

### జీకే వీధి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుందేరి రామకృష్ణ



**గూడెం కొత్తవీధి, జనవరి 8 :** రాజకీయం అనేది పార్టీల మధ్య జరగాలి కానీ అన్నదమ్ముల కలిసి ఉంటున్న గిరిజనుల ఉప కులాల మధ్య చిచ్చుపెట్టే రాజకీయాలు చేయవద్దు అని రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ అన్నారు. ఆది వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏ వర్గానికి చెందిన ఎమ్మె ల్యే అభ్యర్థి గెలిస్తే ఆ వర్గానికే ప్రాధాన్యత ఇవ్వటం వలన మిగతా వర్గీయులు నష్టపోతున్నారు. దీనివలన పార్టీ రాజకీయాలు కాకుండా కులాల మధ్య రాజకీయాల వైరం ఏర్పడుతుంది. అన్నద మ్ముల కలిసి ఉండాల్సిన గిరిజనులు కులాల కుమ్ములాటలో ఒకరికొకరు శత్రువులుగా మారుతు న్నారు. ఇది మంచి పద్ధతి కాదు అని అన్నారు. ఏ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన పార్టీ కోసం మొదటి నుండి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని,కానీ నేటి రాజకీ యంలో ఏ ఎమ్మెల్యే అయినా తన కులానికి తన బంధు వర్గానికే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని, దీనివల్ల మిగతా ఉపకులాల నాయకులు కార్యకర్తలు నిరుత్సాహానికి లోనై వారికి పూర్తిగా వ్యతిరేకి స్తున్నా రని, అందరూ అన్నదమ్ముల ఐకమత్యంగా కలిసి ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్ట పడి, గెలుపు కోసం పాటుపడిన వారిని కాదని తరువాత వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వటం వల్ల తీవ్రం గా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని, కులాలకు అతీతంగా అందరికీ సమాన ప్రాధాన్యత ఇవ్వా లని పార్టీ అభివృద్ధి కోసం, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో రాజ్యసభ సభ్యులు సి.ఎం రమేష్



**పాడేరు, జీకే వీధి, జనవరి 8 :** బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు ప్రతి గ్రామ పంచాయతీ పరిధి లో, కేంద్ర ప్రభుత్వా పథకాల అవగాహన కార్యక్రమం, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్ర మం జి.మాడుగుల మండలం కే.కొడాపల్లి, కుంబిడిసింగి పంచాయితీలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యుడు సిఎం రమేష్ అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు కేంద్ర ప్రభుత్వం, నుంచి వచ్చేటటువంటి పథకాలు, ప్రధానమంత్రి జల జీవన్ మిషన్, ప్రధాన మంత్రి గ్రామ సటక్ యోజన పథకం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం,ఉచిత రేషన్,మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం. ఉజ్వల యోజన పథకం. గిరిజన ప్రాంతం ఏకలవ్య పాఠశాలలు, గిరిజన ప్రాంతంలో మెడి కల్ కాలేజీ గిరిజన విశ్వవిద్యాలయం, జాతీయ రహదారులు, పీఎం కిసాన్ వంటి కార్యక్రమాల గురించి మోడీ ప్రసంగాన్ని వీడియో రూపంలో చూపించి, ఎరువులు పిచ్చి కారి మందు కొట్టేటు వంటి, డ్రోను మిసన్ ఉపయోగించి, పంచాయతీ స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.వి. యన్ మాధవ్, బీజేపీ రాష్ట్ర కార్య దర్శి సురేంద్ర మోహన్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కూడ కృష్ణరావు, బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్య క్షులు కురుసా ఉమా మహేశ్వర రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు/అధికార ప్రతినిధి ఏర్లే శ్రీ రామ మూర్తి, అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామక్రిష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుసా రాజారావు, జిల్లా ఉపాధ్యక్షులు బోండ్ల చిరంజీవి, జి మాడుగుల బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బోయిన నూకరాజు, జిల్లా కార్యదర్శి వాసాది సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు రెగం మత్యలింగం బీజేపీ పాడేరు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పండ ఈశ్వరరావు, చింతపల్లి మండల అధ్యక్షులు సాగిన బాలకృష్ణ, యువ మోర్చా జిల్లా కార్యదర్శి పొటుకూరి శ్రీను మండల కార్యదర్శి బద్నైని సన్య సయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**విజయవాడ, జనవరి 8 :** 40వ డివిజన్ క్రియాశీలక సభ్యత్వ నమోదు సమన్వయకర్త, రాష్ట్ర చేనేత విభాగం కార్యదర్శి హనుమాన్ స్థానిక నాయకులు దుర్గారావు, శ్యామల ఆధ్వర్యంలో నూతన సంవ త్సర క్యాలెండర్‌ను జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్, విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ ఆవిష్కరించారు. కోప్పి శెట్టి వెంకటేశ్వరరావు, బందేచోడ్ శ్రీనివాసరావు, పశ్చిమ నియోజకవర్గం సోషల్ మీడియా హేము పాల్గొన్నారు.

## పాడేరు నియోజకవర్గం సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వర రాజుకి ఘన స్వాగతం



**గూడెం కొత్తవీధి, జనవరి 8 :** మండలంలోని నూతనంగా ఇంచార్జిగా నియమితులై మొట్టమొదటి సారి జి.కే.వీధి మండలంలో అడుగు పెట్టిన సందర్భంగా మండల నాయకులు విశ్వేశ్వర రాజుకీ ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా మండల కేంద్రంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. విశ్వేశ్వర రాజు నాయకులతో మాట్లాడుతూ జి.కే వీధి మండలం నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ కూడ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకీ కట్టుబడి ఉన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేసినా ఘనత మన సీఎం జగన్‌కే సాధ్యం అయ్యిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ మండలంలో నుండి ఎమ్మెల్యే అభ్యర్థికి, పార్లమెంట్ అభ్యర్థికి మంచి మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్, మండల అధ్యక్షుడు, మండల సర్పంచులు పోరం అధ్యక్షులు, అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి, చింతపల్లి జెడ్పీటీసీ, మాజీ జెడ్పీటీసీ, మాజీ ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, స్థానిక సర్పంచ్, స్థానిక ఎంపీటీసీలు, కొయ్యూరు మండల పిఎసిఎస్ ఛైర్మన్, డౌనురు ఎంపీటీసీ, జీకే వీధి మండలం 16 పంచాయితీల సర్పంచులు, ఎంపీటీసీలు, వైస్ సర్పంచులు, వివిధ నామినేటెడ్ పదవుల్లో ఉన్న నాయకులు పార్టీ సీనియర్ నాయకుల, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డెక్కన్ ఫైన్ కెమికల్స్ కంపెనీలో మెగా రక్తదాన శిబిరం



**పాయకరావుపేట, జనవరి 8 :** తలసేమియా వ్యాధితో బాధపడుతోన్న పిల్లల కోసం మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం డెక్కన్ ఫైన్ కంపెనీలో మెగా రక్తదాన శిబిరం జరిగి ంది. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 320 మంది కంపెనీ ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ సంధర్భంగా డెక్కన్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్, హెచ్ ఆర్ పివిఎస్ఎస్ రాజు మాట్లాడుతూ తలసే మియా వ్యాధితో బాధపడుతోన్న పిల్లలను అదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. రక్తదానం చేయడం పట్ల ఉన్న అపోహలు, భయాన్ని ప్రక్కన పెట్టి మానవత్వంతో ఆలోచించి రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన ఉద్యోగులను అభినందించారు. మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ మేనేజరు జగపతి రాజు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతోన్న బాలబాలికలకు రక్తం చాలా అవసరం అని చెప్పారు. మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో తలసే మియా వ్యాధికి గురైన పిల్లలు కోసం ప్రత్యేకంగా తలసేమియా సెంటర్ ఏర్పాటు చేశారు. తుని పరిసర ప్రాంత మండలాల నుంచి సుమారు 50 మంది పిల్లలు మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో చిన్న పిల్లల డాక్టర్లు సంరక్షణలో వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. వైద్య పరీక్షలు, రక్త మార్పిడి, మందులు డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తి ఉచితంగా ఇవ్వడం జరుగు తోందని చెప్పారు. అందువలన రక్త దాతలు ముందుకు వచ్చి ప్రాణ దాతలు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డెక్కన్ ఫైన్ కెమికల్స్ కంపెనీ డైరెక్టర్ కె.వి.ఎల్.పి రాజు, వైస్ ప్రెసిడె ంట్, హెచ్ ఆర్ పివిఎస్ఎస్ రాజు, మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్ మేనేజరు జగపతి రాజు, మదర్ బ్లడ్ బ్యాంక్ గుప్తా, ధన్వంతరీ బ్లడ్ బ్యాంక్ శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పుస్తకాలు పంపిణీ



**పాయకరావుపేట, జనవరి 8 :** మండలంలోని పెంటకోట జెడ్పి హైస్కూల్లో పదవ తరగతి చదు వుతున్న 44 మంది విద్యార్థులకు శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ సభ్యులు కృష్ణంరాజు మాస్టర్ ఆధ్వ ర్యంలో సోమవారం మోడల్ టెస్ట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా రైతు విభాగం జోనల్ ఇంఛార్జి, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, పార్టీ పాయకరావుపేట మం డల అధ్యక్షులు చిక్కాల రామారావు ముఖ్య అతిథిగా విచ్చేసి విధ్యార్ధులకు ఈ మోడల్ టెస్టు పుస్త కాలు అందజేశారు. ఈ సంధర్భంగా చిక్కాల రామారావు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువు కుని మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచిం చారు. విద్యార్థులకు మోడల్ టెస్ట్ పుస్తకాలు అందించిన శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ సభ్యులకు ధన్య వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేపల తాతాజీ, ఉప సర్పంచ్ చిక్కాల సూర్య నారాయణ (బాబు), జెడ్ పి హై స్కూల్ ఛైర్మన్ గేదెల చిన్న అప్పలరాజు, ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, ఉమామహేశ్వరావు పాల్గొన్నారు.

Owned by : Sake Naresh (Chairman) - 9642067900, Managed by : Jammu Sai Kalyan (Managing Director) - 7013030690, Mahendra (Sub editor) - 9866140211 REGD NO : APTEL 16144, Mail Id : janaswaramnews@gmail.com Dr.no : 9-35-4A, Illipilli Narasimha Rao Street, Opp KBN College, Kothapeta, Vijayawada - 520001.